# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 07 | జనవరి, 2026 | పేజీలు :08


## ప్రజాపక్షం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్:** వరంగల్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి ధారా కవిత చేతుల మీదుగా ప్రజాపక్షం జాతీయ దినపత్రిక క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛాయితంగా ప్రజా సమస్యల పైన నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో పత్రిక రంగం ప్రభుత్వం దృష్టికి ప్రజల పరిస్థితుల పైన నిరంతరం నిర్భయంగా ప్రపంచానికి తెలియజేసే విధంగా ఉండాలని అన్నారు. నేడు ప్రజల చేతులలో గొప్ప ఆయుధం పత్రిక రంగం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ జోన్ డిసిపి ప్రజాపక్షం జాతీయ దినపత్రికకప ప్రత్యేక ధన్యవాదములు తెలిపార. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం దినపత్రిక క్రైమ్ రిపోర్టర్ కుక్కల రాజు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

### అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి
### తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం /సంగారెడ్డి :**ఎస్‌సి, ఎస్‌టిలకు సంబందించిన అట్రాసిటీ కేసులు పోలీస్, రెవెన్యూ శాఖలకు సంబందించిన సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ చైర్మేన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఎస్‌సి, ఎస్‌టిసబ్‌ప్లాన్ కింద వివిద శాఖల ద్వారా వెచిస్తున్న నిదులు తదతర అంశాలపై జిల్లా అదికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిదులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాద్యత ప్రతి అదికారిపై ఉందనిఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పట్ల మాతనతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. పదోన్నతుల్లో రోస్టర్ అమలులోఎస్‌సి, ఎస్‌టి లకు అన్యాయం జరిగితే సహించబోమని దీర్ఘకాంగా పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి భూముల సమస్యలను వెంటనే పరిస్కరించాలని కోరారు. కార్పోరేషన్ ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసులలో బాదితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాకం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యనిధి పథంక కింద కావలసిని నిధులకు ప్రతి పాదనలు పంపితే మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్‌ఆర్ ఈజీ ఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ ,గ్రామ పంచాయతి భవనాలు ,గోదాము, మహిలా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మం.జూరులు పొందాలని సూచించారు. జిల్లాలోని నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకోవాలసిన బాద్యత ఎంపిడిఓలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్ లను అందజేశారు. పలువురు ఎస్‌సి, ఎస్‌టితమ సమస్యలపై అందజేసిన పిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్ మాదురి,పాండు అదనపు ఎస్పీ రఘునందన్‌రావు సాంఘీక సంక్షేమశాఖ డీడి అఖిలేష్, రెడ్డి, వివిద శాఖల జిల్లా అదికారులు డిఎస్సీలు ఎంపిడిఓలు పాల్గొన్నారు.



## ఖాళీ బిందెలతో వరంగల్ బల్దియా కార్యాలయం ముందు నిరసన



**ప్రజాపక్షం/ఖిలా వరంగ:**వరంగల్ బల్దియా కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో లక్ష్మీ పురం వాసులు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం వరంగల్ మున్సిపల్ కమిషనర్‌కు వి నతిపత్రం సమర్పించా మాట్లాడుతూ త్రాగునీటి సమస్య గురించి 26వ డివిజన్ 13వ బ్లాక్ ల క్ష్మీ పురం ప్రాంతానికి చెందిన ఎస్‌సి మాదిగ కులానికి చెందిన వారు గత కొంతకాలంగా మాకు సరిగ్గా వాటర్ రావడం లేదని, దీనితో నీళ్లు లేక మేము చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఇట్టి విషయాన్ని అనేకసార్లు సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు మనవి చేసినప్పటికి స్పందించడం లేదని చార్‌బోలి దగ్గర మీటర్ మెయిన్ కరెంట్ సప్లయి లేక మాకు నీటి సరఫరా కావడం లేదని, కావున ఈ సమస్యను త్వరగా స్పందించి తగిన చర్యలు తీసుకొని మాకు నీళ్లు వచ్చేలా చూడాలని లక్ష్మీ పురం గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, భాగ్య, పద్మావతి, పాప విజయ, కన్నయ్య, సువాసిని, విజయ, కళ్యాణి, రమాదేవి, వసంతపాల్గొన్నారు.






# పేషంట్లకు మెరుగైన వైద్యం

### జనరల్ హాస్పటల్‌ను సందర్శించిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:**రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ డాక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం జనగామ జనరల్ హాస్పటల్‌ను అకస్మికంగా సందర్శించి రోగులు ఆరోగ్య పరిస్థితులు, వైద్యం అందుతున్న తీరును పరిశీలించారు. హాస్పటల్‌లోని ల్యాబ్, సిటి స్కానింగ్, ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డులను పరిశీలించారు. పై అంతస్తులోని నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడారు. అందిస్తున్న వైద్యం, మందులు గురించి తెలుసుకున్నారు. సమయానికి భోజనం పెడుతున్నారా..లేదా అని ఆరాతీశారు. భోజనం రుచికరంగా ఉందా..లేదాని అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల రోగాలతో ఇబ్బందులు పడుతూ పేషంట్లు హాస్పటల్స్‌కు వస్తుంటారన్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని, పేషంట్లు పూర్తి స్థాయిలో కోలుకునే వరకు హాస్పటల్‌లోనే వైద్యం అందించాలన్నారు. హాస్పటల్‌లో సరిపడా మదులు, నిల్వ ఉంచాలని, హాస్పటల్ పరిసరాలను ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉండేలా విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంఇ డాక్లర్ వి రాజలింగం, డిఎంహెచ్‌ఓ కె మల్లికార్జున్‌రావు, ఆర్‌యంఓ డాక్టర్ లక్ష్మి నారాయణ హాస్పటల్ డాక్టర్లు పాల్గొన్నారు.

**ముసాయిదా ఓటర్ల జాబితాపై సమీక్ష**

జనగామ మున్సిపల్ పరిధిలో ముసాయిదా ఓటర్ల జాబితాపై కలెక్టర్ రాజకీయ పార్టీలో సమీక్ష నిర్వయించారు. ఒక వార్డు నంపడి మరో వార్డుకు మార్పు కోసం ఫారం8 ద్వారా ధరఖాస్తు చే సుకోవాలన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సందేహాలు, అభ్యంతరాలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు గతంలో ఒక వా ర్డులో నమోదు ఉండి ప్రస్తుతం వేరే వార్డులో నివాసం ఉటే ఆ వార్డుకు ఓటరు మార్చుకోవాలంటే ఫారం8ద్వారా సంబందిత పత్రాలు జతపర్చి స్వయంగా ధరఖాస్తు చేసుకోవానలి, ఈ నెల 7 ఉ దయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జనగామ మున్సిపాల్టీ కార్యాలయంలో సమర్పిస్తే అట్టి ధరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అలాగే మార్పులు, చేర్పులు, మృతి చెందిన వారి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లయితే అట్టి వాటిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే వాటిపై ప్రభుత్వ నిబంధనల మేరకు చర్య తీసుకుంటామన్నారు. తుది జాబితా ఈ నెల 10న ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్న, జనగామ ఆర్‌డిఓ గోపిరాం, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కెసిఆర్‌ని కలిసిన ముత్తిరెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:** మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జనగామ జిల్లాలో రాజకీయాలపై ఈ సందర్భంగాఇరువురి మధ్య చర్చ జరిగింది.

## కోర్ట్ భవన పురోగతిని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** చంపక్‌హిల్స్‌లో నిర్మాణం జరుగుతున్న జిల్లా కోర్ట్ భవన పురోగతిని మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన పనులని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి పలు సూచనలు ఇచ్చిన నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ గోపిరామ్, డిఆర్‌డిఒవసంత, ఆర్అండ్‌బీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పిఆర్‌టియు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని ఎంఇఒపోతుగంటి నర్సయ్య అన్నారు.మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు బైకాని వెంకన్న,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, నాయకులు ఏకాంబరం, మనోహర్, శ్రీనివాస్, రవీందర్, మల్లయ్య, సుధాకర్, గోపాల్‌రెడ్డి, పా షా, దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని పాలకుర్తి మండలంలోని పెద్ద తండా(కే) సర్పంచ్ లావుడియా బాలాజీ నాయక్ అన్నారు.మంగళవారం పెద్దతండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మంజుల, ఉపసర్పంచ్ రవీందర్, ఏఏపీ చైర్‌పర్సన్ అశ్విని, ఉపాధ్యాయులు ,అంగన్‌వాడీ టీచర్లు సరోజన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హలో కామ్రేడ్ చలో ఖమ్మం

### జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఈ నెల 18న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. హలో కామ్రేడ్ చలో ఖమ్మం సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ వందేళ్ళ ముగింపు శతాబ్ది ఉత్సవాల గోడపత్రికలను సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ మాట్లాడుతూ, భారత గడ్డపై కనివిని ఎరుగని రీతిలో ఖమ్మం పట్టణంలో వందేళ్ళ భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని, భారీ బహిరంగ సభకు నాయకులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. దేశం, రాష్ట్రంలో అనేక పార్టీలు ఆవిర్భవించాయని అధికారం ఉంటేనే ఉంటాయని లేదంటే కనుమరుగవుతాయని అన్నారు. అధికారం లేకున్నా ప్రజల కోసం వందేళ్లు నిత్యం ప్రజల పక్షాన నిలిచిన ఘన చరిత్ర సిపిఐ గాని కొనియాడారు. ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందని, అనేకమంది పార్టీలో పనిచేసి ప్రాణ త్యాగం చేశారని అమరుల త్యాగాల చరిత్ర గలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్, క్యాతరాజ్ సతీష్, జిల్లా సమితి సభ్యులు జి.శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, నేరెళ్ల జోసెఫ్, గోలి లావణ్య పాల్గొన్నారు.

## ధర్మన్న కాలనీలో ఉత్తర విద్యుత్ సంస్థ ప్రజాబాట

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు ధర్మన్న కాలనీలో నేడు ఉత్తర విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎస్ఈ విజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొని వివిధ సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విరిగిన స్తంభాలకు బదులుగా కొత్త స్తంభాలు వేయాలని ఎక్స్‌టెన్షన్ పోల్స్, మిడిల్ పోల్స్ వేయాలని, కొంతమందికి జీరో బిల్లు రావడంలేదని స్థానిక మున్సిపాలిటీ మరియు విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లి పలుసార్లు దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపిస్తూ తక్షణమే ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా 25వ వార్డు పరిధిలోని ధర్మన్న కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలు తోపాటు పట్టణంలో ఉన్న 1 నుండి 36 వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరగా స్పందించిన ఎస్ఈ మాట్లాడుతూ చెప్పిన సమస్యలు పరిష్కరించడానికే ప్రజా బాట కార్యక్రమం నిర్వహించామని మహబూబాబాద్ పట్టణంలో వివిధ వార్డుల్లో ఉన్న విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్ , లైన్ ఇన్స్పెక్టర్ దశరథం, ఖదీర్, లైన్మెన్ లు శ్రీనివాస్, రమణ, జేఎల్ఎం లు కిషన్, కుమార్, అరుణ్, విజయ్, సతీష్ ,గంగరాజు, మంద శంకర్ ,తండా శ్రీనాథ్ ,ఎండి రఫీ, ధర్మన్న కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో జనసేవాదల్ శిక్షణ శిబిరం




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఖమ్మం లో జనవరి 18 న సిపిఐ శతాబ్ది సభా జయప్రదం చేయడానికై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం సిపిఐ అనుబంధ జనసేవాదల్ శిక్షణ శిబిరం నిర్వహించారు. సుమారు వందమంది శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ ఖమ్మంలో జనవరి 18న జరిగే భారీ బహిరంగ శతాబ్ది సభలు జయప్రదం చేసేందుకే తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రాల్లో జనసేవాదల్ శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి ఖమ్మం పట్టణంలో జరిగే భారీ ర్యాలీలో ఎర్రసైన్యం కథం తొక్కబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ నేర్చుకోవడం వల్ల ఆపద కష్ట కాలంలో ఉపయోగపడుతుందని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, దాడులు సంభవించినప్పుడు ఆత్మరక్షణకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా ఖమ్మంలో జరగబోయే సిపిఐ శతాబ్ది బహిరంగ సభకు ఐదు లక్షల ప్రజలు పాల్గొంటారని మహబూబాబాద్ నుండి 5,000 మంది 50 బస్సుల్లో ఖమ్మం పట్టణానికి 18వ తేదీన వెళుతున్నట్టు విజయ సారధి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారధి రెడ్డి జన సేవాదళ్ స్టేట్ ఇన్‌స్ట్రక్టర్ పంజాల రమేష్. జిల్లా ఇన్స్టక్టర్స్ వీరవిల్లి రవి, వెలుగు శ్రావణ్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి , తండ సందీప్, ఎండి ఫాతిమా, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, జలగం ప్రవీణ్, 100 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీపై కాషాయ జెండా



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటిపై కాషాయ జెండా ఎగరవేయాలి వరంగల్ జిల్లా ఇంచార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోభారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు నర్సంపేట నాయకులు బూత్ ప్రతిష్టను సంసిద్ధం కావాలని కోరారు. బిజెపి పార్టీకి కార్యకర్తల బలమన్నారు. ఈ సారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నర్సంపేట మున్సిపాలిటీకి గత 11 సంవత్సరాలుగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామాలకు అమృత్ పథకం కింద రూ.32 కోట్ల కూడా కేంద్ర ప్రభుత్వామే కేటాయించిందన్నారు. నర్సంపేట పట్టణంలో మంజూరు అయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ కి ఎన్‌హెచ్ఎం పథకం ద్వారా రూ. 68కోట్లు మంజూరు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ఇంకా చాలా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైనేజీ పనులు,సెంట్రల్ లైటింగ్ తదితర పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నర్సంపేటలో ఈసారి బిజెపి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం, సతీష్, కంభంపాటి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వీ రాజ్, మల్యాల వినయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్లా రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి101ఎ వైస్ గవర్నర్‌గా ప్రమోద్‌కుమార్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వీ 101ఏ వైస్ గవర్నర్‌గా డా. గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ వరంగల్‌లోని ఉషోదయ ప్లాజాలో జరిగిన సమావేశంలో గవర్నర్ మంచాల విజయ్‌కుమార్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవ, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాలలో మరింత అభివృద్ధి సాధించే దిశగా అంకితభావంతో కృషి చేస్తానన్నారు. క్లబ్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ సంస్థ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానన్నారు. అదేవిధంగా రీజియన్ చైర్మన్‌గా డా. మాదంశెట్టి వరూధిని, జోన్ చైర్మన్‌గా పడకంటి రవీందర్‌నిఎంపికచేయడం జరిగిం ది.

## పాఠశాలకు మోటార్, పైప్‌లైన్ నిర్మాణం చేపట్టిన దాత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరాకు సంబంధించిన మోటార్, అదేవిధంగా ఒడ్డేగూడెం ఎస్సీ కాలనీలో తాగునీటికి సంబంధించిన పైపుల నిర్మాణ పనులను మండల కేంద్రానికి చెందిన ఎండీ కరీం తన సొంత ఖర్చులతో మంగళవారం పనులు చేపట్టారు. పాఠశాలలో విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడడంతో కరీం రూ.7500 విలువ గల నీటి మోటార్, ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరాకు సంబంధించిన రూ.20వేలతో నూతనంగా పైప్లైన్ నిర్మాణంపనులు చేపట్టడం జరిగింది. దీంతో దాత ఎండీ కరీంను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుల్ల మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, వార్డు సభ్యులు శ్రీలత శివరాజు, రాజేందర్, అజీమ్, ముజ్జు, జాకీర్, సల్మాన్, ఆసిఫ్, సంతోష్, సమీర్, రాజు, దస్తగిరి, జాహీర్, ఫయాజ్, సమీర్, అస్గర్, సాయి శ్రవణ్, ఇజాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే గ్రామబాట

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని విద్యుత్ శాఖ ఏడీ రణదీర్, గ్రామ సర్పంచ్ కడుతూరి మమత సోమయ్య అన్నారు. మంగళవారం మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న గ్రామ బాట కార్యక్రమం నిర్వహిస్తుందని గ్రామాలలో విద్యుత్ సంబంధించిన సమస్యలుంటే తెలియపరుచాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, విద్యుత్ శాఖ ఏఈ శంకర్, సబ్ ఇంజనీర్ వరుణ్, లైన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మారెడ్డి, ఏఎల్ఎం వాసు, అన్‌మ్యాన్ రమేష్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సమాజ నిర్మాణంలో



## ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నేటి సమాజంలో అన్ని వర్గాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,మెరుగైన ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని మండల అభివృద్ధి అధికారి వి.వేదవతి, ఎంఈవో పోతుగంటి నర్సయ్యలు పేర్కొన్నారు.మంగళవారం మండలకేంద్రంలో డెమోక్రటిక్ టీచర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తలచుకుంటే అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగలరని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారు ఎల్లప్పుడు ముందుంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిటీఎఫ్ జిల్లాధ్యక్షులు షరీఫ్, మండలశాఖ అధ్యక్షులు చిదు

## అంగన్వాడీ కేంద్రంలో పోషక పదార్థాల పంపిణీ

ప్రజాపక్షం/టేకుమట్ల:గర్మిళ్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ మూడవ సెంటర్లో మంగళవారం అన్నప్రసన్న,పోషక పదార్థాల పంపిణీ కార్యక్రమాలను అంగన్వాడీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గర్మిళ్లపల్లి నూతన సర్పంచ్ పచ్చిక దిలీప్‌రెడ్డి,ఉప సర్పంచ్ నల్లబెల్లి మొండయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆరునెలలు పైబడిన పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని,గర్భిణీలకు పోషక పదార్థాలను పంపిణీ చేసారు.అనంతరం పిల్లలతో సరదాగా ఆటపాటలతో అలరించారు.సర్పంచ్ ,పాలకవర్గానికి అంగన్వాడీ టీచర్లు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుమలత,అంగన్వాడీ సూపర్‌వైజర్ సరోజన ,టీచర్లు సోమిడి స్వరూప,విజయ,లావణ్య,ఆశ కార్యకర్తలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైరు చోరీ

ప్రజాపక్షం/మంగపేట/తాడ్వాయి:ములుగు జిల్లా తాడ్వాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య నేతకాని వరి పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి దానిలో ఉన్న కాపర్ వైర్ దొంగలించారు. దుర్గం రమణయ్య బుధవారం వరి పొలంలో నాటు పెట్టుకోవడానికి సిద్ధమయ్యాడు. ఈలోపే ట్రాన్స్‌పార్మర్ కాపర్ వైర్ దొంగిలించడం పోలం నాటు ఆగడం దుర్గం రమణయ్య చాలా మనోవేదనకు గురయ్యానని తెలిపాడు.

## రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా

ప్రజాపక్షం/మహాదేవపూర్;రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా విధిస్తామని రవాణా శాఖ అధికారి మహ్మద్ సందాని అన్నారు.రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు పోలీస్, రవాణా,ఆర్అండ్‌బి,పంచాయితీరాజ్,జాతీయ రహదారులు,ఐరాడ్ డిఆర్ఎం అధికారులతో కలిసి సైన్‌బోర్డులు,మలుపులు,లైటింగ్‌తదితర సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని బొమ్మాపూర్ మూలమలుపు వద్ద ప్రత్యేయకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు పునరావృత్త కాకుండా చర్యలు,అవసరమైన చోట మరమ్మత్తులుసైన్‌బోర్డుల ఏర్పాటు,స్పీడ్ నియంత్ర చర్యలు చేపట్టాలని అన్నారు.రోడ్డు నియమాలు ఉల్లంఘిస్తే భారీగా జరిమానా మిధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ,పిఆర్‌ఈ వెంకటేశ్వర్లు,ఐరాడ్ డిఆర్ఎం లక్ష్మణ్,ఆర్అండ్‌బి డీఈ,సిఐ వెంకటేశ్వర్లు ఎస్సైలు పవన్‌కుమార్,శశాంక్ పాల్గొన్నారు.

## ఎస్పిని కలిసిన గౌడ సంఘం నాయకులు

ప్రజాపక్షం/కాటారం;జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సంకీర్త్ ను మంగళవారం గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మారగోని శంకర్ గౌడ్,కారెంగుల తిరుపతి గౌడ్,అరిగెల వెంకటరాజం గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా సేవాభావం,నాయకత్వంతో ఈ ప్రాంత ప్రజల రక్షణకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కల్లుగీత అధ్యక్షుడు వెంకట రాజం,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా



ప్రజాపక్షం/ తొర్రూరు : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని తొర్రూరు మున్సిపాలిటీ వార్డు ఇన్‌చార్జ్ ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బంజార నగర్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని భూక్య అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ఆరవ వార్డు అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇన్‌చార్జ్ ఈదురు ఐలయ్య మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసే విధంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. తొర్రూరు పట్టణంలో గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో చేసిన పనులు తప్ప ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పని మొదలు పెట్టలేదన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిపిరాల మాజీ సర్పంచ్ గద్దల బిక్షపతి, మాజీ ఎంపిటిసి మంగళపల్లి ఆశయ్య, ధరావత్ అరుణ బాలు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్, మంగళపల్లి నాగరాజు, ధరావత్ గణేశ్, భూక్య శ్రీకాంత్, మంగళపల్లి సుధాకర్, మంగ్య, భూక్య ప్రియాంక, భూక్య సరోజ, భూక్య సావిత్రి, భూక్య విజయ, సుజాత, పద్మ, శ్రీలత, గిరిజన నాయకులు, మహిళలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ల ముసాయిదా లోపాలు సరిచేయాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్:మానుకోట మున్సిపల్ ఓటర్ల ముసాయిదా తప్పుల తడగా ఉందని, పెద్ద ఎత్తున లోపాలు, తప్పులు ప్రచురితం అయ్యాయని వాటిని తక్షణమే సవరించేందుకు ఆదేశాలు ఇవ్వాలని మహబూబాబాద్ అఖిలపక్ష పార్టీలు సిపిఐ, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, బిజెపి, టిడిపి నాయకులు జిల్లా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈనెల 5న మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ముసాయిదాను వ్యతిరేకించామని, అందులో ఉన్న లోపాలను కూడా వివరిస్తూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్దేశించిన వార్డు భౌగోళికహద్దుల పరిధిలోనే సంబంధిత ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒక ఇంటిలో అధికంగా అత్యధికంగా నమోదైన ఓటర్లను పరిశీలించాలని, 1నుండి 36వార్డుల పరిధిలో వార్డు సంబంధిత ఓటర్లు 50శాతం మాత్రమే ఉన్నారని మిగతా 50శాతం వార్డుకు సంబంధం లేని వారి పేర్లు ఉన్నాయని, వార్డుకు నిర్దేశించిన పోలింగ్ బూతుల సంఖ్యకు మించి సుమారు 20 నుండి 40బూతుల వరకు ముసాయిదాలో వచ్చాయని, వాటిని నిబంధనల ప్రకారం సంబంధిత వార్డులో నిర్దేశించిన బూతులను మాత్రమే ఉంచాలని వేరే బూతుల నుంచి వచ్చినవి ఆయా వార్డుల్లోనే చేర్చి జనవరి 8లోపు తప్పులను సవరణ చేసి ముసాయిదా ప్రతులను అందించాలని అఖిలపక్ష పార్టీల నేతలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.అజయ్‌సారథిరెడ్డి, సురేష్‌నాయకుడు, సూర్నపు సోమయ్య, మార్నేని వెంకన్న, శ్యాంసుందర్‌లోయ, బొమ్మ వెంకటేశ్వర్లు, ఖలీల్, పెరుగు కుమార్, ఎండి ఫరీద్, సమ్మెట రాజమౌళి, మాదరబోయిన యాకన్న పాల్గొన్నారు.

## వరంగల్‌కు మరిన్ని 'ఇవి'బస్సులు కేటాయించాలి

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఉమ్మడి వరంగల్ జిల్లాకు మరిన్ని ఎలక్ట్రిక్ వాహన (ఇవి) బస్సులను కేటాయించాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేఆర్ నాగరాజు అసెంబ్లీ సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ టూవీలర్స్‌లో బ్యాటరీలు బ్లాస్ట్ అవుతూ మరణిస్తున్నారని ప్రజల్లో భయం నెలకొన్నదని, అలాంటి అపోహలను తొలగిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తీసుకున్నదా ఉంటే దాని వివరాలను వెల్లడించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వరంగల్ జిల్లాకు 100 ఈవీ ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించేదుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## స్వయం సహాయక సభ్యులకు అక్షరజ్ఞానం అవసరం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:స్వయం సహాయక సభ్యులకు (ఎస్‌హెచ్‌జి) అక్షరజ్ఞానం అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. వరంగల్ జిల్లా వయోజన విద్యాశాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉల్లాస్( అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమ నిర్వహణలో భాగంగా అక్షరాస్యత అమలుపై మెప్మా సిఆర్‌పిలకు బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోని మెప్మా సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి జోనా, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిల్లా వయోజన విద్య కోఆర్డినేటర్ రమేష్ రెడ్డి, డిఎంసి రజిత రాణి, టిఎంసి వెంకటరెడ్డి, సిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాపక్షం/తొర్రూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కెనడా సోఫార్ డైరెక్టర్ సింగిరెడ్డి శోభ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో బాల వికాస ఆధ్వర్యంలో మహిళా సాధికారత అనే అంశంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కెనడా నుండి డీఈ రోచిలే పాఠశాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ బాల వికాస సంస్థలో పని చేసే వివిధ గ్రామాలకు చెందిన మహిళలు వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతీయ సంస్కృతి విధానాలను తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల వికాస మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కెనడా ప్రతినిధులు జాస్మే బెలూన్, మనోహపాలిస్, నికోలసత్, లిన్ లారో, హెలెన్, బాల వికాస ప్రోగ్రాం మేనేజర్ లతా, జ్యోతి, అమూల్య, తొర్రూరు ప్రతినిధులు వై.రమ, ఎం.రమ, జె.శైలజ, ఎం.సరిత, కంఠాయపాలెం, ఉప్పరిగూడెం సర్పంచ్‌లు దుంపల శ్రీదేవి, రాగి సంగీత, బాల వికాస రమేష్, సుకన్య, శోభ, బాల వికాస మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో పత్రికలే కీలకం

ప్రజాపక్షం/హసన్ పర్తి:ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ప్రజలకు తెలియజేయడంలో పత్రికల పాత్ర కీలకం అని తాసిల్దార్ పూజారి కిరణ్ కుమార్ తెలిపారు. హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలంలో మంగళ వారం ప్రజా పక్షం దిన పత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ప్రజలకు తెలియజేయ డంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ఉన్నాయని అన్నారు.డిప్యూటీ తహసిల్దార్ ఎండి రహీం పాషా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ పాజిల్ మాదిగ, జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు రాజారపు బిక్షపతి, మండల సిబ్బంది, ప్రజా పక్షం పత్రిక మండల రిపోర్టర్ ఎర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గాలిపటాల ఎగురవేతలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సంక్రాంతి పండుగ అంటే గాలిపటాల సందడి అనేది తప్పనిసరి అని, పిల్లలు ఆనందంగా గాలిపటాలు ఎక్కించడం చూడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని,అయితే ఈ ఆనందం ప్రమాదంగా మారకుండా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.ప్రత్యేకంగా నిషేధిత చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నివారించాలని, ఇది మనుషులకే కాకుండా పక్షులకు కూడా తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుందన్నారు. సాధారణ కాటన్ దారంతో తయారైన మాంజాను మాత్రమే ఉపయోగించాలని,ఆనందంతో పాటు బాధ్యత కూడా అవసరం.

## కూరగాయల పంటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారులు

ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కూరగాయల పంట క్షేత్రాలను మంగళవారం ఉద్యానవన విస్తరణ అధికారి రాజర్షి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యాన శాఖ వరంగల్ జిల్లా నుండి కూరగాయల సాగు చేసే రైతులకు ప్లాస్టిక్ మల్చింగ్ మీద 50 శాతం సబ్సిడీ, డ్రిప్ వేసుకునే సన్న చిన్నకారు రైతులకు 90 శాతం, దళిత గిరిజన రైతులకు 100 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సీతక్క తనయుడి సూర్య పరామర్శ

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొడ్డే పైడయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క తనయుడు సూర్య మంగళవారం నర్సాపూర్ చేరుకొని పైడయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చటం తోపాటు పైడయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య వెంట గ్రామకమిటీఅధ్యక్షులుబొచ్చు.అ శోక్,మాజీసర్పంచ్‌పాముకుంట్ల.భద్రయ్య, నాయకులు బొచ్చు సమ్మయ్య, చిలువేరు.రాజేందర్,మైస.భిక్షపతి,యువజన కాంగ్రెస్ నాయకులు, మే కల రాజేష్,కన్నం మహేందర్,బండి.రమేష్,గణేష్ నాయకులు పాల్గొన్నారు.

## కెటిఆర్ రాకకు స్వాగతం, పలకడానికి ర్యాలీతో వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని సింగరాజు పల్లి గ్రామం నుండి భారీ ర్యాలీతో జనగామ జిల్లా కేంద్రానికి కేటీఆర్ రాకను పురస్కరించుకుని జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సింగరాజుపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. సింగరాజు పల్లి గ్రామం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పార్టీ జెండాలు నినాదాలతో ఉత్సాహంగా కొనసాగింది. మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకడానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను ఐక్యతను చాటుతూ ర్యాలీ జిల్లా వ్యాప్తంగా ఆకర్షణగా నిలిచింది.

## ములుగు పిఎ స్‌హెచ్‌ఎంఎటిజి కార్యవర్గ ఎన్నిక

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ములుగు జిల్లా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యా యుల ముఖ్య సమావేశం గోవిందరావుపేట పి వి ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించు కొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ నూతన కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులుగా పి శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షు లుగా యమ్ మధు మహిళా ఉపాధ్యక్షు లుగా జె ప్రజ్ఞ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి వేణుగోపాల్ కోశాధికారిగా జె నాగేశ్వర్ రావు ఎన్నిక కావడం జరిగింది పి ఎ ప్ హెచ్ యమ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠ శాలల ప్రధానోపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతర ఏర్పాట్లపై ఎస్‌పి సమీక్ష

**ప్రజాపక్షం/ములుగు:**మేడారం జాతర బందోబస్తు కోసం వచ్చే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలని, సిబ్బందికి కల్పించే వసతులలో అలసత్వం వహించద్దని ములుగు జిల్లా ఎస్‌పి రామ్‌నాథ్ కేకన్ అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జాతర తేదీలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను త్వరితగిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. సిబ్బందికి తగిన వసతులు కల్పిస్తే వారు పూర్తి స్థాయిలో నిబద్ధతగా పని చేసే అవకాశం ఉందని, అందువలన వారి కల్పించే వసతులలో నిర్లక్ష్యం పాటించరా దని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ములుగు ఓఎస్‌డి శివం ఉపా ధ్యాయ ఐపిఎస్, ఏటూరునాగారం ఏఎస్‌పి మనన్ బట్ ఐపిఎస్, ములుగు డిఎస్‌పి రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/కొత్తగూడ/గూడూరు;**పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల అప్ర మత్తంగా ఉండాలని కొత్తగూడ పశువైద్యాధి కారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.మంగళ వారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మైలారం గ్రామంలో పశుసంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత మెగా గర్భధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన కొత్తగూడ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పశువులు ఉన్న రైతులు లింగనిర్ధారణ చేసి కేవలం ఆడదూడలు పుట్టే వీర్యాన్ని రైతులు సద్విని యోగం చుసుకోవాలని అన్నారు.ముఖ్యం గా చూడి పశువులు సరైన పోషకాహారం అందించాలని గర్భకోషవ్యాధుల నివార ణకు ఈశిబిరాలను సద్వినియోగం చేసుకొ వాలని అన్నారు.శిబిరంలో సుమారు 74 పశువులు రాగా 31 ఏదోకురని గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. మందులు ఎని మిది శివుడి నిర్ధారణ 5 గర్భకోశ వ్యాధులు చికిత్సలు జరిపి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.మిగతా ఈకార్య క్రమంలో గ్రామ రైతులు పశువైద్య సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ జహీర్ గోపాల్‌మి త్రులు సిహెచ్ వెంకటేశ్వర్లు ఎస్ సతీష్ బి శివ గ్రాపాడి రైతులు పాల్గొన్నారు.

# అందుబాటులో రైతులకు విత్తనాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలో రబీకి సరిపడు 2,600 మెట్రిక్ టన్నుల ఎరు వులు అందు బాటులో ఉన్నాయని, జిల్లాలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవ సాయ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాల యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబా టును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదే శించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటి కప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రద్దీ నియం త్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయా లని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగే షన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవ సాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు పాల్గొన్నారు.

# భూపాలపల్లిని జిల్లా చేసిన చరిత్ర బిఆర్‌ఎస్‌ది

### బస్తీబాటలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**చిన్న గ్రామమైన భూపాలపల్లిని మున్సిపాలిటీ, జిల్లా చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధి లోని కాసింపల్లి 12,13 వార్డుల్లో బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు కటకం జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల సంద ర్భంగా బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజలను సమాయత్తం కావడం బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అన్నిరంగాల్లో రూ.400కోట్లతో భూపాలపల్లి అభివృద్ధి జరిగిందని అన్నారు. దాంతో భూముల రే పెరిగాయని తెలిపారు. పనుల మంజూరు కాకున్నా శిలాఫలకాలు వేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారపార్టీ డ్రామాలు ఆడుతున్నదని తెలిపారు. అధికా పార్టీ సిఎం నుండి కింది స్థాయి వరకు అందరు ప్రతిపక్ష పార్టీ నాయకులను బెదిరిస్తూ, తప్పులు కేసులు పెడుతు న్నారని అన్నారు. స్థానికంగా మాజీ వైస్ చైర్మెన్ పై తప్పుడు కేసులు పెడుతూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు ప్రజల్లో మద్దతులేదని అక్రమ ఓట్లద్వారా గెలువాలని భూపాలప ల్లిలో అక్రమ ఓట్ల ఎక్కింపుకు పాల్పడుతూ ఎన్నికల్లో గెలు వాలని చూస్తుందని రమణారెడ్డి ఆరోపించారు. ఈ కార్య క్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మెన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లు లేని తుది ఓటరు జాబితా రూపకల్పన



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**పొరపాటులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పుర పాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలి పారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, టీపీఓ సునీల్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పునర్జన్మను ప్రసాదిస్తుంది




**ప్రజాపక్షం/భూపాలపల్లి:**మనకు అమ్మ జన్మనిస్తే రోడ్డు భద్రత అనేది మనకు పునర్జన్మను ప్రసాదిస్తుందని, రోడ్డు పైన వాహనాలు నడుపుతున్నప్పుడు క్రమశిక్షణతో, బాధ్యతతో మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సి.హెచ్. రమేష్ బాబు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రత, నేషనల్ యూత్ డే ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, నిర్ల క్ష్యంతో డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు పడతాయని అన్నారు. ముఖ్యంగా లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు వాటి ఓనర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వెయ్యి మంది విద్యార్థులు రోడ్డు భద్రత అవగా హనలో పాలు పంచు కోవడం అభినందనీయమని జడ్జి ఆనందాన్ని వ్యక్తం చేసారు. భవిషత్తులో బాధ్యతాయుత పౌరులుగా తయారు కావాలని విద్యార్థు లకు సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, అడిషనల్ ఎస్.పి.నరేష్ కుమార్, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి.శ్రీనివాస్, డిఎస్‌పి సంపత్ రావు, ఆర్ టిఓ సందాని, డిఈఓ రాజేందర్, సిఐ నరేష్ కుమార్, ఎస్ఐ సాంబమూర్తి వెయ్యి మంది విద్యార్థులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర వైద్య సదుపాయాలు :కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామటౌన్:** ఆస్పత్రికి వచ్చే రోగులకు సమగ్ర వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆస్పత్రిలోని ల్యాబ్, సిటీ స్కానింగ్ గదిని, యాడీఐడీ కేంద్రం, డయాలసిస్ యూనిట్, జనరల్ వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని , వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే రోగులకు పూర్తి స్థాయి కోలుకునే వరకు నిరంతర పర్య వేక్షణ చేసి వైద్య సదుపాయాలు అందించాలన్నారు. ఆస్పత్రిలో ఎల్లప్పుడు సరిపడ మందులు నిల్వ ఉంచాలని, పరిసరాలను ఎల్ల ప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం.డా.వి.రాజలింగం, డీఎంహెచ్‌వో కె.మల్లి ఖార్జున్‌రావు, ఆర్‌యంఓ డా.లక్ష్మీ నారాయణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అభినందించారు. హైద రాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రదర్శ నలో ప్రతిభ కనబర్చి లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదిం చిన అబ్బాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులను ఆయన ప్రత్యే కంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 20 మంది విద్యార్థులు లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. అదే విధంగా వరల్డ్ రికార్డ్‌లు సాధించిన బానోత్ రుద్ర, అనూషలను కలెక్టర్ అభి నందించి మెడల్స్, సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్లు పింకేష్‌కుమార్ ఐఎఎస్, బెన్‌షాలోం ఐఎఎస్, సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు, పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించడం ద్వారానే పంటల దిగుబడి పెంపు

**ప్రజాపక్షం/జనగామ:**రసాయ ఎరువులను తగ్గించడం ద్వారానే పంటల దిగుబడి పెరుగుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేల మన సంపద, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనపైనే ఉంద న్నారు. భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేత అత్యంత ముఖ్యమైందని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవ సాయం సుస్థిరంగా కొనసాగుతుందన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుల మందులు వినియోగించడం వలన నేల కాలుష్యం పెరిగి సహజ సూక్ష్మ జీవులు నాశనం అవుతాయన్నారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకా లను మాత్రమే వినియోగించవచ్చుని, దీని వలన పంట దిగుబ డులు పెరగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోని, సహాయ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యమూర్తి , ట్రైనీ డిప్యూటీ కలె క్టర్లు వెంకటరమణ, తేజస్వీ, మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్‌రెడ్డి, వ్యవ సాయ విస్తరణ అధికారులు రాజేష్, అనిల్ పాల్గొన్నారు.

## నర్సరీ స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం మడల కేంద్రంలో ప్రతి ఇంటికి పూల, పండ్ల, నీడను ఇచ్చే మొక్కల పెంపుడల గురించి నర్సరీ కోసం గ్రామ పంచాయతీ పరిధిలో స్థలాన్ని మేయర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దాస రమేష్, సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి ఐదు రకాల మొక్కలను అందించాలే లక్ష్యంతో గ్రామంలో 13వేల మొక్కల పెంపుడల కోసం సరిపడా స్థలాన్ని పరిశీలన చేసి నట్లు తెలిపారు. వానాకాలం వరకు గ్రామ ప్రజలకు ఐదు రకాల మొక్కలను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నట్ల సుప్రజ, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు అజహార్, గుండ్లపల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్ సైన్స్ ఫెయిర్ విజయవంతానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** ఈనెల 19 నుండి 23 వరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న ఎస్.ఐ.ఎస్.ఎఫ్ సైన్స్ పేర్ (సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్) విజయవంతానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. మంగళవారం జూమ్ ద్వార SISF 2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశము కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సైన్స్ ఫేర్ ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించి ఆయా శాఖల అదికారులకు స్పష్టమైన విధులు బాద్యతలను అప్పగించారు. ఈ సైన్స్ ఫేర్ సంగారెడ్డి జిల్లా ఆర్సీ పురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23,2026 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇది దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్టాత్మక సైన్స్ పేర్ కావడంతో ఏలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సైన్స్ ఫేర్ నిర్వహణలో బాగంగా అదనపు కలెక్టర్ (ఎల్,బి) మొత్తం కార్యక్రమ సమన్వయ భాద్యతలు నిర్వహించనుండగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నారు. డెఎంహెచ్ఓ వైద్య ఆరోగ్య సదుపాయాలు ,అంబులెన్స్ సౌకర్యాం ఏర్పాటు చేయాలని డీఇఓ సైన్స్ ఫేయిర్ కు సంబందించిన సంబందిత అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. డిటీఓ బడ్జెట్ అంశాలను జిల్లా రవాణా అదికారి విద్యార్థులు అతిథుల రాకపోకలకు రవాణా సౌకర్యానికి ఏర్పాట్లు చేయాలని డిపిఆర్ఓ మీడియాతో సమన్వయం చేసుకోవాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ అగ్నిమాపక భద్రత చర్యలకు తగిన చర్యలు తీసుకోవాలని నీటీ సరఫరా పారిశుద్ధ్యం ఏర్పాట్లను జిహెచ్ఎమ్‌సి (తెల్లాపూర్ డివిజన్)టీజిఎస్‌పిడిసిఎల్ నిరంతర విద్యుత్ సరపరా చేయాలని వేదిక కుర్చీలు తదితర మౌళిక వసతులు ఆర్ అండ్ బి శాఖ ఏర్పాటు చేయాలని చెప్పారు. టీషర్టు క్యాఫ్ ,నోట్‌బుక్స్ వంటి సామగ్రి జిఎండిఐసి అందించడానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్లు ఎన్‌సిసి విద్యార్థులు సమన్వయాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



**ప్రజాపక్షం /హత్నూర :** హత్నూర మండలంలోని సికింద్రాపురం గ్రామంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరు పేదలకు వరం అని స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన భాదిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందంచే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని ఆమె అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా హత్నూర మండలం సికింద్రాపూర్ గ్రామానికి చెందిన వారికి మంజురైనరూ (1,60,00) ఓక్క లక్ష ఆరువై వేయిల ఐదు వందల రూపాయల చెక్కును లబ్దిదారుని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాయిని వీరేందర్ ,గోపాల్ రెడ్డి ,వీరప్రసాద్ ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల్ ఉపసర్పంచ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం /సదాశివపేట :** రేజింతల్ ఉప సర్పంచ్‌కు ఘనసన్మానాన్ని మిత్ర బృందం నిర్వహించారు. సదాశివపేటలో మండలంలోని రేజింతల్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్ గా విజయం సాదించిన ముక్క గళ్ళ అశోక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు శ్రావణ్ కుమార్ అలాగే ఛత్రపతి యువసేన నాయకులు నర్సింలు, సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్‌లు పాల్గొని విజయవంతం చేశారు. ఇంకా అనేక ఉన్నతమైన పదవులను స్వీకరించాలని మనస్ఫూర్తిగా అభినందించారు.

# ఐటిఐ విద్యార్థులకు అప్రెంటీస్ మేళా

**ప్రజాపక్షం /హత్నూరా :** సంగారెడ్డి జిల్లా పరిధిలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లలో ఉత్తీర్ణులైన అన్ని ట్రేడ్ ల అభ్యర్థుకు జనవరి 12 ఉదయం 10 గంటలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ ఐటిఐ హత్నూర నందు వివిధ పరిశ్రమల్లో అప్రెంటిష్ చేసేందుకు ప్రదాన మంత్రి జాతీయ ఆప్రెంటీస్ మేల నిర్విస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. రాఘవేందర్ ఎస్ ఏసి తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ ( wwwaprentship india Govin) లో తమ పేర్లు నమోదు చేసుకొని ఆ నఖల్ కాపీని బయోడేటా ఫారంతో పాటు సంబందిత ఎడ్యుకేషన్ సర్టిపికెట్లు జత చేసి ఆప్రెంటీస్ మేలా కు హాజరు కావాలన్నారు. అభ్యర్థులకు ప్రభుత్వ ,ప్రైవేటు సంస్థల యందు ఆప్రెంటీస్ అవకాశాల కల్పించడునని కావున ఇట్టి సదావకాశాన్ని ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సిపిఐ పార్టీ వందేళ్ల ఉత్సవాల ముగింపు సభ జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/గజ్వేల్:** సీపీఐ పార్టీ వందేళ్ల ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో జరుగుతుండగా, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరుతూ గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ ఆధ్వర్యంలో నేతలు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది అమరులై 10 లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పార్టీ వందేళ్ల సభ ఖమ్మంలో జరుగుతుండగా, ఈ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్మికులు, కర్షకులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గజ్వేల్ పట్టణ కార్యదర్శి స్వర్గం రాజేశం, నేతలు కొండకింది పోచయ్య, బోండ్ల సాయిలు, రుద్రారం బిక్షపతి, కొండి మల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే చక్కటి భవిష్యత్

**ప్రజాపక్షం/గజ్వేల్:** విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని కొడకండ్ల సర్పంచ్ లక్ష్మీ కొండయ్య పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయులను ఆమె సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఉందని తెలిపారు. శత శాతం విద్యార్థులు పాఠశాలకు హాజరవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, విఓ చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయులు రహేళ్ల, కల్పన, సాధన, సాయి ప్రియ, అంగన్వాడి టీచర్ రమ తదితరులు పాల్గొన్నారు.

# 41 రోజుల మండల శివదీక్షలో శివస్వాముల బృందం



**ప్రజాపక్షం /సదాశివపేట :** సమస్త భక్తులకు మాఘ మాసంలో వచ్చే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది మద్యంత రహితుడు సృష్టి లయకారకుడు అయినటువంటి ఆ పార్వతి పరమేశ్వరులను ఆరాదించి సేవించడానికి స్థానిక సంగమేశ్వర మందిరంలో పిల్లోడి రాచన్న గురుస్వామి ఆద్వర్యంలో భక్తులు మాలాధారణ ధరించడం జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి రాచన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ భక్తి మాలాధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ దీక్ష ధరించిన స్వాములందరికి సకల సంపద లు ,ఐష్ట్యైశ్వరాలు, పార్వతి పరమేశ్వరుల సంపూర్ణ అనుగ్రహం చేత కలుగుతాయని ఎల్లప్పుడు ఆనందంగా ఉండే మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే దైవం ఏదైనా ఉన్నారంటే ఆ పార్వీతి పరమేశ్వరులేనని అన్నారు. శివరాత్రి పర్వదానాన్నికి ముందు శివదీక్ష చేపట్టి 41 రోజుల పాటు ఒక పూజ బిక్ష చేస్తూ శివనామస్మరణంతో శివ స్వాములు కఠోరమైన దీక్ష భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో 41 రోజులలో ప్రతి సోమవారం నాడు పెద్ద ఎత్తున ఆ పరమేశ్వరుని మహా పడిపూజ కార్యక్రమాన్ని చేయడం స్వామి వారిని సేవించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం శ్రీ సంగమేశ్వర మందిరంలోశివ దీక్ష మాలాదారణ ధరించిన శివ స్వాములు 60 మంది స్వాములు శివమాల తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న గురుస్వామితో పాటు రాజశేఖర్ గురుస్వామి , స్వామి,రమేష్ గురుస్వామి , వడ్డు రాజు స్వామి, పూల వెంకట్ గురుస్వామి, మల్లేశం గురుస్వామి లోకేష్ గురుస్వామి రాజు గురుస్వామి పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండాపూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్దతపై జిల్లా కలక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబందిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్దంగా ఉండాలని తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్థించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని ఎక్కడా అలసత్వానికి తానివ్వ కూడదని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగ ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి భాద్యతతో పనిచేయాలని శాఖల మద్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్లు మాదురి, పాండు నోడల్ అధికారులు ,మున్సిపల్ కమీషనర్లు సంబందిత తహాసీల్దార్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాహనదారులకు ప్రాణ రక్ష

## రూరల్‌సిఐ జార్జ్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** శిరధారణం వాహనదారులకు ప్రాణ రక్షా అని మెదక్ రూరల్ సీఐ జార్జ్ అన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసినార్సింగి చౌరస్తా వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగావ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వర్గల్ నవోదయలో ఆకట్టుకున్న యూత్ పార్లమెంట్

## ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఉమ్మడి మెదక్ జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం 27వ జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు జరగగా, ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ రాజేందర్ పర్యవేక్షించగా, ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, గౌరవ అతిథులుగా విద్యాలయ హైదరాబాద్, భూపాల్ రీజనల్ అధికారులు చక్రపాణి, దేవేందర్ కుమార్, భారత ప్రభుత్వ పార్లమెంటరీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ పోటీల్లో స్థానిక జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులతో పాటు వాల్సాట్ (గుజరాత్) కొల్లం (కేరళ) విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చర్చలు, ప్రశ్నోత్తరాల ప్రదర్శన ఆహుతులను ఆలోచింపజేయగా, నూతన విద్యా విధానం, రైల్వే దుర్ఘటనలు, లోకసభ మరియు అసెంబ్లీకి జరిగే జమిలి ఎన్నికలపై విద్యార్థులు ప్రస్తావించి ఆకర్షించారు. అదే విధంగా ప్రశ్నోత్తర సమంయ, జీరో అవర్లో పర్యావరంణ, నీటి కాలుష్యం, రైతు సమస్యలు, విదేశాంగ విధానం, విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఇబ్బందులు, మహిళా రిజర్వేషన్ బిల్లు, పరీక్షా విధానం, విద్యా బిల్లుపై సమగ్రంగా చర్చించి ఆమోదించారు. మొదటగా ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పై సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. అనంతరం చక్కటి ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాల 16 మంది విద్యార్థులను గుర్తించి ప్రశంసించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ నిజజీవితంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు కావాలని ఆకాంక్షించారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డితో పాటు సదాశివపేట మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మల్కాపూర్ శివారులో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలు నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. సతీమణి టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ జెండా పట్టుకొని పార్టీ కోసం పని చేసిన వారిక మొదటి ప్రాధాన్యత గా టిక్కెటు ఇవ్వడం జరుగుతదని కొత్తగా వచ్చి కండువా వేసుకున్న వారిక టికెట్ ఇచ్చే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో లేని పదేళ్లలో కూడా పార్టీ కోసం చాలా మంది నాయకులు ,కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని వారికే మొదటి ప్రయారిటీ ఉంటుందన్నారు ఇక పోతే వార్డుల వారీగా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా ముందుగానే ప్రకటించుకున్న అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. అలా కాకుండా ఇబ్బందులు పెట్టే విధంగా ఎవరైనా పని చేస్తే వారిని పార్టీ నుంచి బయటికి పంపిస్తామని హెచ్చరించారు.

**వాగ్దానాలు నేను నెరవుస్తా :** ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు సంబందించి ఎన్ని వాగ్దానాలు చేసినా గెలిచిన అనంతరం అన్ని వార్డుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆ పనులన్నీ తానే స్వయంగా చేయిస్తానని జగ్గారెడ్డి హామీచ్చారు. పోటీలో నిలబడే అభ్యర్థులు బాగా పని చేయాలని సూచించారు. ఇక పోతే ఎన్నికల్లో తనను ప్రచారానికి ఎవరు కూడా పిలవద్దని అవసరం ఉంటే తన సతీమణి నిర్మల ప్రచారానికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. టికెట్ల విషయంలో గాంధీ భవన్‌కు వెళ్లి అక్కడ ఉన్న నాయకులను ఇబ్బంది పెట్టే పని ఎవరు చేయొద్దని సూచించారు.



చైర్మెన్ అభ్యర్థుల ప్రకటన

మున్సిపల్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మెన్‌గా నిలిచే అభ్యర్థులను జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, అభ్యర్థిగా కూన సంతోష్ ,వైస్ చైర్మన్‌గా షఫీలు ఉంటారని స్పష్టం చేశారు. ఒకవేళ ఇక్కడ ఎస్సీ రిజర్వ్ అయితే చైర్మన్ అభ్యర్థిగా మహేష్ లాల్ ఉంటారని అలాగే సదాశివ పేట చైర్మన్ ,వైస్ చైర్మన్ ల అభ్యర్థులను తరువాత ప్రకటిస్తానని జగ్గారెడ్డి అన్నారు.

# ఎబివిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుంకరి సాయిలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పాపన్నపేట గ్రామానికి చెందిన సుంకరి సాయిలు ఎన్నికయ్యారు. శంషాబాద్ లో గత మూడు రోజులుగా ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఇట్టి మహాసభల్లో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న సుంకరి సాయిలును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా, మండల నాయకులు సుంకరి సాయిలు ఎన్నికకు హర్షం వ్యక్తం చేశారు.

# బస్సులు సర్వీస్ రోడ్డు వెంబడి రావాలని గ్రామస్తులు ధర్నా

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం రాంపూర్ బస్సు స్టేజి వద్ద రాంపూర్ సీతా నగర్ గ్రామ ప్రజలు మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులు సర్వీస్ రోడ్డు వెంబడి రాకుండా హైవేపై నుండి వెళ్లిపోవడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉందని గంటపాటు రోడ్డుపై ధర్నా చేశారు. ప్రజలతో, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఇప్పటినుండి సర్వీస్ రోడ్డు వెంబడి ఆర్టీసీ బస్సులు వచ్చేటట్లు చూస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పడంతో ఆందోళన చేస్తున్న ప్రజలకు ఎస్సై సర్ది చెప్పారు. ఇప్పటినుండి సర్వీసు రోడ్డు వెంబడి ఆర్టీసీ బస్సులు రాకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని రెండు గ్రామాల ప్రజలు ఆర్టీసీ అధికారులకు హెచ్చరించారు.

# నూతన సర్పంచ్ ఉపసర్పంచులతో ఎస్ఐ సమావేశం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లతో మంగళవారం రోజున నిజాంపేట స్థానిక పోలీస్ స్టేషన్ లో యస్.ఐ రాజేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజలకు శాంతి భద్రతల ప్రాముఖ్యత, సిసి కెమెరాల ఉపయోగం గురించి అవగాహన కల్పించి, నేర నివారణలో పోలీస్ శాఖకు సహకరించాల్సిందిగా సూచించారు. ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు ఫైనాన్స్‌ల అప్పుల బాధకు యువకుడు బలి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని బచ్చిరాజు పల్లి లో గ్రామానికి చెందిన వడ్ల నవీన్ తండ్రి నారాయణ నెలవారి ప్రైవేటు ఫైనాన్స్ అయినా పిన్‌కేర్ గ్రూపులో అప్పు ఉన్నందున పిన్ కేర్ ప్రతినిధులు నవీన్ ను ఇబ్బందులకు గురి చేయడం వల్ల బాధలు భరించలేక మంగళవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు, తనకు అన్న బాలకిషన్ మరియు అమ్మ రత్నమ్మ ఉన్నారు. ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. పింకేర్ బ్యాంక్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏకగ్రీవంగా మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్ష ఎన్నిక

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్ లో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షునిగా సూర రాములు ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్ములను ఫోరం అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాతూరి భాను ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమరసేనారెడ్డి, ఆకుల బాలయ్య, బత్తుల మధు, మహేష్, అంజిరెడ్డి, రాజశేఖర్, రామ్ చంద్రం, పుష్పలత, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఆపాలి

## సిఐటియు మెదక్ జిల్లా కమిటీ డిమాండ్

**ప్రజాపక్షం/టేక్మాల్:** వెనిజులాపై అమెరికా చేపడుతున్న దురాక్రమణను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో జిల్లా నాయకురాలు నరసమ్మ మాట్లాడుతూ అమెరికా దాడులను తీవ్రంగా ఖండించారు. వెనిజులాలోని వివిధ ప్రాంతాలపై బాంబు దాడులు చేస్తూ అమెరికా దురాక్రమణ చర్యలకు పాల్పడుతోందని ఆమె విమర్శించారు. వెనిజులాలో అధికార మార్పు తీసుకురావడం, మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా అమెరికా తన సైనిక, నావికా దళాలను వెనిజులా చుట్టూ సమీకరిస్తోందన్నారు. డిసెంబర్ 2025 మొదటి వారంలో ప్రకటించిన అమెరికా జాతీయ భద్రతా వ్యూహం2025 యొక్క నిజస్వరూపం ఇప్పుడు బయటపడిందని పేర్కొన్నారు. పశ్చిమార్ధగోళంలో అమెరికా దళాలను కేంద్రీకరించి మొత్తం ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకురావాలన్న ట్రంప్ ప్రకటన పొరుగుదేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని నరసమ్మ ఆరోపించారు. 2017, 2018లో కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ముఖ్యంగా వెనిజులా, నికరాగువ, క్యూబాలకు వ్యతిరేకంగా అమెరికా దాడులకు ప్రయత్నిస్తోందని తెలిపారు. అమెరికా దురాక్రమణను వెంటనే ముగించి కరేబియన్ సముద్రం నుంచి తన సైనిక దళాలన్నింటినీ ఉపసంహరించుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. లాటిన్ అమెరికాను శాంతి ప్రాంతంగా ప్రకటించాలని, సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యాన్ని అనుమతించకూడదని పేర్కొంది. అమెరికా దురాక్రమణను ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం ఆమోదించాలని, వెనిజులాపై దాడులు నిలిపివేయడానికి అమెరికాపై అంతర్జాతీయ ఒత్తిడి పెంచాలని సీఐటీయూ కోరింది. అలాగే ఈ దాడులను ఖండిస్తూ భారత ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కృష్ణ, నర్సింలు, శివయ్య, శంకర్ పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో విద్యుత్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

**ప్రజాపక్షం/టేక్మాల్:** టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మంగళవారం మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గల్లీని పరిశీలిస్తూ విద్యుత్ సరఫరాలో ఉన్న లోపాలు, కొత్త విద్యుత్ స్తంభాల అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి నమోదు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో విద్యుత్ శాఖ ఏఈ ఉదయ్ భాస్కర్‌తో పాటు టౌన్ హెల్పర్ షౌకత్ అలీ పాల్గొని పరిశీలన నిర్వహించారు. గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్యలపై సమగ్ర పరిశీలన చేపట్టడం ద్వారా శాశ్వత పరిష్కారానికి ఈ స్పెషల్ డ్రైవ్ దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మ రమేష్, ఉపసర్పంచ్ మేకలకాడి శంకరయ్య, వార్డ్ మెంబర్లు నాగు



లపల్లి రాజు, నాగులపల్లి సదాశివుడు, ఆగమనోల యాదగిరి, భోగం వీరేశం, భోగం బాలకృష్ణ, వడ్ల నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోఆపరేటివ్ మాజీ డైరెక్టర్ విద్యాసాగర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు రమేష్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి శేషు గౌడ్, చల్ల నరసింహులు, వెంకటాపురం గంగారం గౌడ్, పిండి శివ శంకర్, తిమ్మిగారి శంకు, వడ్ల ప్రసాద్, చాకలి సతీష్, గ్రామపంచాయతీ ఈఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను సన్మానించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలంలోని అధికారులను, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్సై రాజేష్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ లను నిజాంపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిజాంపేట గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు.ఉప సర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు టంకరి ప్రశాంత్, దుర్గయ్య, సంధ్య, తాడెం లత, నసీమా బేగం, పాల్గొన్నారు.

# ఎంపి రఘునాథన్ రావును కలిసిన రాంపూర్ సర్పంచ్

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలంలోని రాంపూర్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని మెదక్ పార్లమెంటు లోకసభ సభ్యులు రఘునందన్ రావును కలవడం జరిగిందని రాంపూర్ సర్పంచి ప్రవీణ్ తెలిపారు. ఎంపీ గారిని గ్రామానికి బస్సు సౌకర్యం కొరకు కామారెడ్డి డిపో మేనేజర్ తో మాట్లాడి కామారెడ్డి నుండి భూంపల్లి ఎక్స్ రోడ్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరినారు. అందుకు డిపో డిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా హనుమంతరావు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** సర్పంచ్‌ల ఫక్షరం మండల అధ్యక్షులుగా ఏదుల్లాపూర్ సర్పంచ్ కల్లూరి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట పంచాయతీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు భూమన్న ఆదేశాల మేరకు మంగళవారం చండి గార్డెన్‌లో సర్పంచ్‌ల ఫోరం మండల ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాక్షులుగా మర్రి సుజాతకృష్ణారెడ్డి, లకావత్ తేజశ్విని రాజేందర్‌నాయక్, ప్రధాన ఆర్యదర్శిగా గైనిబైటి ప్రవీణ్‌గౌడ్, గౌరవ అధ్యక్షులుగా అశోక్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా సింగాయపల్లి నారాయణరావు, ఆకు కొమురయ్య, లింగరబోయిన రాములు, కార్యదర్శిలుగా గునంగారి రాజు, బేగరి నర్సయ్య, కొర్రోత్ సహదేవ్, నెనావత్ విజయ్, గౌరవ సభ్యులుగా బాసంపల్లి అమృతఅశోక్ గౌడ్, కుక్కల పెంటమ్మ, బానోత్ కవితరమేష్‌నాయక్, సోముకృష్ణవేణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు నూతన అధ్యక్షులు కల్లూరి హనుమంతరావు అన్నారు.

# రేగోడ్‌లో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీమెంట్

**ప్రజాపక్షం/రేగోడ్ :** మాజీ సర్పంచ్ చెన్నై గారి నర్సిములు స్మారకార్థం రేగోడ్ లో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రేగోడ్ మండల యువ యాకుడు చెన్నయ్యగారి చక్రపాణి అన్నారు మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి తెలిపారు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా 66,00066 రెండో బహుమతిగా 33,333 నటదు అందజేస్తామని అన్నారు క్రికెట్ క్రీడాకారులకు పేర్లు నమోదు చేసుకోవాలని ఎంట్రీ ఫీజు 2500 ఉంటుందని అన్నారు ఇతర వివరాల కోసం ఫోన్ చేసి తెలుకోవాలన్నారు

# నేడు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కొల్చారం:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా కొల్చారం మండలానికి 26 మంది లబ్దిదారులకు సుమారుగా 12 లక్షల రూపాయలు విలువగల cmrf చెక్కులు పంచడం జరుగుతుంది. కావున కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 11 గంటలకు పైన తెలుపబడిన లబ్దిదారు అందర్నీ కూడా నర్సాపూర్ పట్టణంలో గల సాయి కృష్ణ ఫంక్షన్ కు అందరి లబ్దిదారులను తీసుకువెళ్లి అట్టి సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఇప్పించడం జరుగుతుంది. కావున అట్టి కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తెలపాలి : కలెక్టర్ హైమావతి

### దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలుపాలని అని జిల్లా కలెక్టర్ హైమావతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పురపాలక ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంతో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, ప్రజ్ఞాపూర్, గజ్వేల్ మున్సిపాల్టీలో త్వరలో సాధరణ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంతో అయా మున్సిపల్ వార్డుల్లో ఓటర్ జాబితను రూపొందించట జరిగిందన్నారు. వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితాను రూపోందించటం జరిగిందన్నారు. ఓటర్ జాబితాలే ఏవైన అభ్యంతరాలు ఉన్నాయని తెలిపితే ప్రభుత్వానికి తెలియజెస్తామన్నారు. ఈనెల 10వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితను ప్రచురించటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్,రమేశ్, నాగేంద్ర, బాలకృష్ణ,వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనారు.దేవాదుల ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో దూల్మిట్ట, మద్దూరు, చేర్యాల మండలాల్లో అవసరమైన




పెండింగ్‌లో ఉన్న భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీఓ రాంమూర్తి. ఇరిగేషన్ సంబంధిత మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విబిజిరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు పరచాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి కార్మికుల ప్రయోజనాలను కాలరాసే విబిజి రామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు.ఎన్నోపోరాటాల ద్వారా వామపక్ష పార్టీల మద్దతుతో ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005 లో సాధించుకున్న చట్టబద్ధమైన హక్కుగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి కూలీలకు తీరని అన్యాయం చేస్తూ రాష్ట్రాలపై పెను భారాన్ని మోపే చట్టాన్ని చేయడం దుర్మార్గమన్నారు. గతంలో మోడీ రైతుల ప్రయోజనాలను కాలరాసే నల్ల చట్టాలను తెచ్చినప్పుడు వాటికి వ్యతిరేకంగా రైతు సంఘాలు ఐక్యమై పోరాడి విజయం సాధించిన రైతు పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని, వీబిజీరామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి గత 20 ఏళ్లుగా అమలవుతున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మికులు, రైతులు పేదలు ప్రజా సంఘాలు సమైక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## శాస్త్రీయ దృక్పథానికి విద్యార్థులు పోరాడాలి

### ప్రొఫెసర్ వికాస్ వాజ్‌పేయి

**ప్రజాపక్షం/ వరంగల్ :** శాస్త్రీయ దృక్పథంకై విద్యార్థులు పోరాడాలని, సమ సమాజ స్థాపన దిశగా విద్యార్థులు సమాజాన్ని ప్రభావితం చేయాలని ప్రొఫెసర్ వికాస్ వాజ్‌పేయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు వరంగల్ పట్టణ కేంద్రంలోని పోచం మైదాన్ దగ్గర అబ్బూస్ ఫంక్షన్ హాల్ ప్రారంభమయ్యాయి.ప్రొఫెసర్ వికాస్ వాజ్‌పేయి మాట్లాడుతూ ప్రగతిశీల ఉద్యమాలకు ఆద్యం పోసిన ఒక విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ అని కొనియాడారు. ఎంతో చరిత్ర కలిగిన విప్లవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు ప్రారంభ ఉపన్యాసం చేయడానికి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఒకపక్క ప్రభుత్వాలు విద్యార్థులకు శాస్త్రీయత లేని పాఠ్యాంశాలను చెప్పి కుల, మత, వర్గ ప్రాంత వివక్షతలను పు నాది మెట్టుగా తమ అధికారాన్ని చలాయించుకునే రీతిలో విద్యా వ్యవస్థను తయారు చేసిందన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు అర్షం సంపూర్ణ జిల్లా కలెక్టర్ నుండి అవార్డు అందుకోగా, ఈ సందర్భంగా పూర్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎంపిపిఎస్ బాలు తండ, ధర్మరావుపేట ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన అర్షం సంపూర్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొని పూలమాలలు వేసి శాలువా కప్పి గౌరవించారు. సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడిచి విద్యారంగంలో అందించిన సేవలకు ఈ



సన్మానం గుర్తింపుగా నిలిచిందని ప్రశంసించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సంపూర్ణ మాట్లాడుతూ భావి తరాల విద్యా అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం మండలంలో విద్యా చైతన్యాన్ని మరింత పెంచుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గౌడ సంఘం కార్యాలయంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఏల్ది శ్రీనివాస్,(బిక్షం) ఉపాధ్యక్షుడు ఏల్ది శ్రీనివాస్(పాపయ్య) గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అశోక్‌నగర్ గ్రామ సర్పంచ్, జాడి అచ్యుతం, ఉప సర్పంచ్ కదురు సారయ్య గౌడ్, వార్డు సభ్యులు బుడిగ కొమురయ్య గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు ఎల్జి శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడ కులం నుండి ఉప సర్పంచ్‌గా కదురు సారయ్య గౌడ్, వార్డు మెంబర్‌గా బుడిగే కొమురయ్య గౌడ్ గెలుపొందడం మాకెంతో సంతోషకరమని ఇలాంటి పదవులు మా గౌడ కులం సభ్యులు ఎన్నో ఉన్నత పదవులు గెలుపొంది



ముందుకు వెళ్ళాలని కోరుకుంటూ, సర్పంచ్, ఉప సర్పంచ వార్డు మెంబర్లు కలిసి గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మలా గీతాంజ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ పోలీస్ అధికారుల సమన్వయంతో పోచంమైదాన్ కూడలిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను శాశనం చేస్తున్న విషాద కథలుగా మారుతున్నాయి తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్టు పెట్టుకోకపోవడం ఇవన్నీ ట్రాఫిక్ ఉల్లంఘనలుగా తె లిపారు. అనంతరం సుమారు 200 మంది విద్యార్థులచే ప్లకార్డులతో, నినాదలతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, వాహనదారులతో ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రతిజ్ఞ చేయించారు. కూడలి వద్ద న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం సాయికుమార్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత, ఏఎస్‌పి శుభం, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, వరంగల్ భారత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలస సుధీర్, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ సుజాత, మట్వాడ ఇన్స్‌స్పెక్టర్ కరుణాకర్, మోటార్ వెహికిల్ ఇన్స్‌స్పెక్టర్ టి జయపాల్‌రెడ్డి, సబ్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## మండలాధికారులను కలిసిన సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని బాల్ నాయక్ తండా సర్పంచ్‌గా ఇటీవల నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం శ్రీనివాస్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ జి కిషన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజేందర్‌ను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సర్పంచ్ శ్రీదేవి సమ్మయ్య దంపతులను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య వీరన్న, భూక్య సురేష్, యాకూబ్, గుగులోత్ దేవేందర్, సూర్యం, భూక్య వెంకటేష్, గుగులోత్ రామన్న, భూక్య జుమ్మిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించిన వాహనదారులకు సన్మానం

**ప్రజాపక్షం/రేగోడ్:** వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రేగోడ్ ఎస్ఐ పోచాయ్య అన్నారు మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగాంగా రేగోడ్ బసవేశ్వర చౌక్ వద్ద పోచారం రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు హెల్మెట్ ధరించి వెళుతున్న వాహనదారులకు శాలువాతో సన్మానించారు వాహనదారులకు పలు సూచనలు ఇచ్చారు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చని అన్నారు వాహనదారులకు మద్యం సేవించి నడిపిన అతివేగంతో వెళ్లన రాంగ్ రూట్లో వాహనాలు నడిపి మైనర్లకు వాహనాలు ఇచ్చిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## విశ్వకర్మ యువసేన ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన శానగొండ కమలమ్మ ఇటీవల మరణించగా మంగళవారం విశ్వకర్మ యువసేన ఆధ్వర్యంలో భాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రేవేజు రమేష్ ,అన్నాజి నరేష్,తిరుపతి,రాజశేఖర్,భానుచందర్,సురేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన శ్రీ హర్షిత,చింతకింది ఐశ్వర్య,సావనపల్లి నారాయణ,మైల భూమయ్యలు ఇటీవల మరణించగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లు భాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,సంతోష్,బుర్ర ప్రభాకర్,శ్రీహరి, మోహన్,అనీల్,ఐలయ్య,రాజు,అంజయ్య,రవి,చందు తదితరులున్నారు.

## సిపిఐ వంద సంవత్సరాల ముగింపు సభను జయప్రదం చేయండి

### -సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్




**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ నాయకులతో కలిసి బహిరంగ సభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్మిక,విద్యార్థి,యువజన, రైతు ,మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి వెట్టి చాకిరి విముక్తి కోసం రాజీ లేని పోరాటాలు చేసిన ఘనత సిపిఐకే దక్కుతుందని అనారు.దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగమిశక్తులు కోరుకుంటున్నారని ఈ నేపథ్యంలో వంద సంవత్సరాల ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించుతున్న మండలంలోని యువతి యువకులు,మేధావులు,తరలివచ్చి అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.సిపిఐ నాయకులు బోనగిరి మహేందర్,మండల సహాయ కార్యదర్శి సంగెం మధు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,రొడ్డ చరణ్,ఉల్లి లింగయ్య,దొంతి లక్ష్మ ణ్,బాలయ్య పాల్గొన్నారు.

## బాలుడి చికిత్సకి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** చిన్నకోడూర్ మండలంలోని విఠలాపూర్ గ్రామానికి చెందిన అందెల రవళి సుదర్శన్ దంపతులకు కుమారుడు (11) సంతానం గత రెండు సంవత్సరాలుగా బ్రెయిన్ క్యాన్సర్‌తో తీవ్రంగా భాధపడుతూ చికిత్స పొందుతున్నాడు.అనేక ఆసుపత్రులకు తిరిగిన ఫలితం లేకపోవడంతో ప్రస్తుతం ఆయుర్వేద చికిత్సను ఆశ్రయిస్తున్నారు.మంగళవారం విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి బాలుడి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయాల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నర్సంపేటకు రూ.59కోట్ల నిధులు మంజూరు

**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 59కోట్ల నిధులను సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు మంజూరు చేయించడం సంతోషకరమని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలో నివరంగల్ రోడ్డు కూడలి వద్ద శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నర్సంపేట అభివృద్ధి కొరకై 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తూ మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట తరపున ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మేము అభివృద్ధి చేసినన్నామని, మేము నిధులు తీసుకొచ్చినామని చెప్పుకుంటున్న విషయాన్ని నర్సంపేట పట్టణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకునే మీరు 2018 నుండి మొన్న వరకు మీ పార్టీకి సంబంధించిన వాళ్లే నర్సంపేట మున్సిపాలిటీకి చైర్మన్‌గా కొనసాగారని, మీరు కూడా ఐదేండ్లు ఎమ్మెల్యేగా కొనసాగారని, మీ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉందన్నా విషయం మరిచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోదసాంబయ్య, గంధం నరేందర్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న పాల్గొన్నారు.



## సిపిఐ శతాబ్ది సభకు వేలాదిగా తరలి రావాలి

### ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి

**ప్రజాపక్షం/తొర్రూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో ఈ నెల 18న నిర్వహించే సీపీఐ శతాబ్ది బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో సీపీఐ శతాబ్ది బహిరంగ సభ వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓమ బిక్షపతి, బందు మహేందర్ మాట్లాడుతూ ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. సీపీఐ పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారతదేశంలో విభజించి పాలించే బీజేపీని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు. నలబై దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి యాకయ్య, కె.వీరన్న, ఎన్.వెంకన్న, ఎ.బిక్షపతి, సంపత్, బి.యాకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కెనడా సోఫార్ డైరెక్టర్ సింగారెడ్డి శోభ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్‌లో బాల వికాస ఆధ్వర్యంలో మహిళా సాధికారత అనే అంశంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కెనడా నుండి డీఈ రోచిలే పాఠశాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ బాల వికాస సంస్థలో పని చేసే వివిధ గ్రామాలకు చెందిన మహిళలు వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతీయ సంస్కృతి విధానాలను తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల వికాస మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

## జూనియర్ కళాశాల యాజమాన్యాల క్రీడా సంబురాలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాలల కరస్పాండెంట్స్ కి క్రికెట్ పోటీలు జరిగాయి. వరంగల్ లో గత పన్నెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ మీట్ ఈ సంవత్సరం చివరి రోజు ఎస్సార్ విద్యాసంస్థల యూనివర్సిటీ స్టేడియంలో అట్టహాసంగా ముగిసాయి. దీనికి ముఖ్య అతిదిగా వరంగల్ డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ పాల్గొన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఏ వరదా రెడ్డి, టీపీజేఎంఏ లో సీనియర్ సభ్యులు, ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, షైన్ , రేసోనెన్స్ , శివాని విద్యా సంస్థల చైర్మన్ ల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ క్రికెట్ పోటిలో మొత్తం ఆరు జట్లు పాల్గొనగా వీటికి కెప్టెన్లుగా గౌరు తిరుపతి రెడ్డి, జి సురేందర్ రెడ్డి, పి.అశోక్ రెడ్డి , కే నరేంద్ర , ఎస్ శ్రవన్ రావు , డి. మహేష్ వ్యవహరించారు.చివరి రోజు డీ టీం (గౌరు తిరుపతి రెడ్డి ), ఈ టీం (డి. మహేష్ ) మధ్య హోరాహోరి పోటిలో గౌరు తిరుపతి రెడ్డి నాయకత్వం వహించిన డీ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వరదా రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అన్ని కళాశాల కరస్పాండెంట్స్ మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడడంతో పాటు కలిసికట్టుగా పనిచేసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అసోసియేషన్ సీనియర్ సభ్యులు, ముఖ్య అతిది వరంగల్ డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శారీరక మానసిక ఆనందాన్ని పంచడమే కాక మనలో ఉన్నటువంటి ఐకమత్యాన్ని తెలియజేస్తాయని అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ రావుకు ఘనంగా నివాళులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పత్రికా రంగంలో మఫిషియల్ ఎడిటర్ గా, అసిస్టెంట్ ఎడిటర్ గా విశిష్ట సేవలందించి గ్రామీణ జర్నలిజానికి ప్రాణం పోసిన సీనియర్ జర్నలిస్ట్ టి.కె. లక్ష్మణ్ రావు మ్రుతిపట్ల ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్ లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ లో జర్నలిస్ట్ లక్ష్మణ్ రావు వెల్ విషర్స్ సర్కిల్ నేత్రుత్వంలో జరిగిన సంతాప సమావేశానికి యూనియన్ లకు అతీతంగా డెస్క్ జర్నలిస్ట్ లు, వివిధ ఛానల్స్, పత్రికల స్టాఫ్ రిపోర్ట్ లు, ఫొటో జర్నలిస్ట్ లు, గ్రామీణ విలేకరులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ లు టీయూ డబ్ల్యూజె డెస్క్ జర్నలిస్ట్ ల ఫోరం స్టేట్ కన్వీనర్ శెంకేసి శంకర్ రావు, డెస్క్ జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర నాయకులు వర్ధెల్లి లింగయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజె ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం, సీనియర్ జర్నలిస్ట్ కెంచ కుమారస్వామి(కేకే)మాట్లాడుతూ టి.కె. లక్ష్మణ్ రావు గారి వ్రుత్తిపరమైన అంకిత భావం, ప్రత్యేకించి గ్రామీణ జర్నలిస్ట్ లు, జర్నలిజం పట్ల ఆయనకున్న మక్కువ వారిని ప్రోత్సహించిన తీరును సంతాప సమావేశంలో కొనియాడారు. మానవీయ కథనాలతో గ్రామీణ ప్రజల జీవితాలను తెరచి చూసిన జర్నలిస్ట్ గా, తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల జీవితాలు ప్రతిబింబించే అనేక కథనాలకు సంచలనాత్మక శీర్షికలను అందించిన జర్నలిస్ట్ గా లక్ష్మణ్ రావు ది విశిష్టమైన పాత్ర అని అన్నారు. ఎంతో మందికి గ్రామీణ జర్నలిస్ట్ లుగా, స్టాఫ్ రిపోర్ట్ లుగా, సబ్ ఎడిటర్లుగా వివిధ పత్రికల్లో అవకాశాలు కల్పించేందుకు తోడ్పడిన 'ఓ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్' అని కీర్తించారు. లక్ష్మణ్ రావు మరణం గ్రామీణ జర్నలిజానికి తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు పాల్పడటమే లక్ష్యంగా పనిచేస్తే ఆలోటును తీర్చగలమని అన్నారు.

## ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, పాల్గొన్నారు.



## మాంజా ముప్పుకు వంద రూపాయల కవచం!

### ప్రాణాల భద్రతపై వాహనదారుల జాగ్రత్త

**ప్రజాపక్షం/నెక్కొండః** డిసెంబర్, జనవరి నెలల్లో దేశవ్యాప్తంగా పట్టణాలు, పల్లెలు అన్న తేడా లేకుండా పతంగుల సరదా మరల మొదలయ్యింది. పిల్లల నుండి పెద్దల వరకు అందరికి పతంగులు ఎగురవేయడం ఒక ఉత్సవంలా మారింది. కానీ ఈ సరదా మధ్య చైనా నుండి వచ్చిన మాంజా వైపు మాత్రం పశుపక్షలే కాదు, మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది.! మాంజా దారంతో జరిగిన ప్రమాదాల్లో ఇప్పటికే పలువరు గాయపడగా, కొందరు ప్రాణాలు కల్పోయిన ఘటనలు కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ మాంజా వైరు శాపంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారుల హెచ్చరికలు, నిషేధాలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వాహనదారులే తమ ప్రాణాలను తామే కాపాడుకునే మార్గాలు వెతుక్కుంటున్నారు. ఇది చూసిన వారికి నవ్వు తెప్పించినా, లోతుగా ఆలోచిస్తే ఇది వ్యవస్థ వైఫల్యానికి అద్దం పడుతున్న దృశ్యమే. పతంగులు ఆకాశంలో ఉండాలి. .ప్రాణాలు రోడ్డుపై కాపాడుకోవాలి వస్తే ఎలా? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో చర్చకు వస్తోంది. మాంజా దారాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వందల రూపాయల కవచాలే ప్రజల రక్షణగా మిగిలిపోతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## బ్యాంక్ కార్యకలాపాలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** జిల్లా సహకార పరపతి బ్యాంక్ (డిసిసిబి ) కార్యకలాపాలను సమర్ధవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డిసిసిబి బ్యాంక్ ను డిసిసిబి చైర్ పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. బ్యాంక్ నిర్వహణ తీరు సమర్దవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ యొక్క పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, అదేవిధం గా బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం నూతన సం.2026 సందర్భం గా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిఓ సంజీవ రెడ్డి, జనగామ డిసిఓ కోదండరాం, డిసిఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డిసిఓ నీరజ , బ్యాంక్ సిఈఓ వజీర్ సుల్తాన్, డిపిఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచేది ప్రజాపక్షం

### హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్

**ప్రజాపక్షం, కమలాపూర్ః** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రజాపక్షం పత్రిక పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపక్షం కమలాపూర్ మండల రిపోర్టర్ వెల్ది కుమార్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రణవ్ ఆవిష్కరించారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ నిజాయితీగా పని చేసే వ్యక్తికి ప్రజలలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజాపక్షం పత్రిక ప్రజలలో మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సమ్మక్క ,సారలమ్మ జాతర కమిటి చైర్మన్ ల నియామకం

**ప్రజాపక్షం, కమలాపూర్ః** ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరుపుకునే సమ్మక్క సారలమ్మ జాతర కమిటీల నియామకం మంగళవారం ప్రణవ్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. కమలాపూర్ సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ చేరాల రోహిత్, కన్నూర్ చైర్మన్ పల్లె సంతోష్ గౌడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ నియామక పత్రాలను అందించినట్లు తెలిపారు. ప్రణవ్ చైర్మన్ రోహిత్, పల్లె సంతోష్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మౌటం కుమార్ స్వామి, మాట్ల రమేష్, నరసింహా రెడ్డి, పరశురాములు, వార్డు మెంబర్ గంధసిరి అనిల్, వార్డు, జన్ను బిక్షపతి, వెంగళ విజయ్, పుల్ల శోభన్, అశోక్, శ్రీనివాస్, బత్తుల చంద్రశేఖర్, రాజు, కన్నూర్ మాజీ చైర్మన్ సురేష్, ఒసుకుల పవన్, మాట్ల మహేశ్వర్, మునీందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.